# సింగిల్ పేజీ కథలు

## శ్రీమతి ఉద్యోగం

''అయితే నీ నిర్ణయంలో మార్పు లేదా?''

''నేను ఈ నిర్ణయం ఏ పరిస్థితిలో తీసుకోవలసి వచ్చిందో ...కు వివరించి చెప్పాక కూడా..మీరు ...కా ఇలా రెట్టించి అడగటం ఏమీ బాగాలేదండి. ప్లీజ్ అర్ధం చేసుకోవడానికి ప్రయత్నించండి.''

''మరొక్కసారి ఆలోచించు స్వాతీ.''

''మళ్ళీ..మళ్ళీ ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాను''

''ఛీ..ఛీ..నా మాటకు అ...లు విలువ లేకుండాపోతోంది ఇంట్లో. నేనంటే ఎవరికీ గౌరవం లేదు. అందరూ నా మాటకు ఎదురు చెప్పేవారే. ఇది ఇల్లు కాదు. నరకంలా వుంది'' అని గట్టిగా అరుస్తూ కుర్చీలోంచి లేచాడు మాధవ్.

''మీకు మరీ అంతగా నేను ఉద్యోగం చేయడం ఇష్టం లేకపోతే..మీ ఇష్టప్రకారమే కానివ్వండి'' అంది స్వాతి మాధవ్‌ని ఉద్దేశించి.

స్వాతి పెళ్ళయిన తరువాత మొదటిసారి భర్తతో గొడవపడింది.

రాత్రి భోజనాల సమయంలో..రాఘవ అన్నా, వదినలని ఉద్దేశించి మెల్లగా ...క్కో మాట కూడ బలుకుక్కుంటూ చెప్పాడు. ''...థర్డ్ ఇయర్ ఫీజ్ కట్టాలన్నయ్యా''

''చూద్దాం'' అంటూ ...గంలోనే భోజనం ముగించాడు మాధవ్. చూద్దా...న్నాడే కాని వాడికి డబ్బులు ఎక్కడనుంచి తెచ్చివ...లో అర్ధం కాలేదు. అర్ధరాత్రి అయినా నిద్రరాలేదు.

అతడికి నిన్న జరిగిన సంఘటన గుర్తుకువచ్చింది.

★★★


''ఏంటోయ్ మాధవ! ...వంగా ఆలోచిస్తున్నావ్?'' అంటూ పలకరించాడు కొలీగ్ కాంతారావ్.

''ఎప్పుడూ వుండే సమస్యలే!''

''ఏంటో అవి..'' అంటూ ఆసక్తిగా అడిగాడు కాంతారావ్.

''ఈ మధ్య ఖర్చులు బాగా పెరిగాయి''

''ఓస్ ఇంతేనా? అంత మాత్రానికే జీవితంలో సర్వం కోల్పోయిన వాడిలా దిగులుపడుతున్నావ్'' అంటూ నవ్వుతూ అడిగాడు కాంతారావ్. కాంతారావ్‌కి తెలుసు అతడు దిగులుపడుతున్న సమస్య అది కాదు. మరొకటి వుందని. దాన్ని ఎలాగైనా



రాబట్టాలని పట్టుదలగా...

'సమస్యలు చెప్పుకుంటే సగం తీరుతాయ్. మాధవ. కమాన్ యార్.స్పీకవుట్'' అంటూ ప్రేమగా అడిగాడు.

'మా ఆవిడకి ఓ మంచి కంపెనీలో జాబ్ ఆఫర్ వచ్చింది. తనని జాబ్‌లో చేరమనాలా? వద్దా? అని ఆలోచిస్తున్నాను''

'నీ సమస్య నేను తీర్చలేను. ఐయామ్ సారీ. కాని ఆడవాళ్ళు ఉద్యోగం చేస్తే..వాళ్ళు డబ్బులు సంపాదించటం నేర్చుకుంటే మగాళ్ళని సరిగ్గా పట్టించుకోరోయ్. పైగా మగాళ్ళ మాటకి మాటిమాటికి ఎదురు చెబుతారు. నువ్వెంత అంటే? నువ్వెంత? అంటారోయ్. అందుకే పెద్దలు 'ఉద్యోగం పురుష లక్షణం' అన్నారేగాని 'ఉద్యోగం స్త్రీ లక్షణం' అనలేదుగా! ఇది కాస్త డీప్‌గా ఆలోచించవలసిన విషయమే!''

''అంతేనంటావా కాంతారావ్?''

''అందరూ అలా వుంటారని నేను స్పష్టంగా చెప్పలేనోయ్. కాని చాలామంది అలాగేవుంటారు. అంతెందుకు మన వెంకట్రావ్ లేడూ..వాడి భార్య ఏదో ఉద్యోగం చేస్తుందట. పొద్దుటే వెళ్ళిపోతుంది. సాయంత్రం వీడికన్నా లేటుగా వస్తుందట. వంట పని, ఇంటి పని అంతా వాడే చేస్తాడట. భార్యపైన 'గ్రిప్' సాధించలేని వాడు..అస్సలు మగాడేనా? మొగుడేనా? నువ్వే చెప్పు మాధవ్..''

''వెంకట్రావ్‌ని, అతడి భార్యని చూస్తుంటే నాకు మీరు చెప్పినట్లుగా అనిపించలేదు. వాళ్ళది అన్యోన్య దాంపత్యంలా అనిపించింది కాంతారావ్ గారు.'' అన్నాడు మాధవ్.

''అంతే అనిపిస్తుంది మాధవ్. కలికాలం మహిమ. నేను మొదట్లో నీలాగే అనుకున్నాను. కాని తరువాతే తెలిసింది. ఆమె ఎవరైనా వచ్చినప్పుడు మాత్రమే అలా ప్రవర్తిస్తుందట. ఏదో నువ్వు అడిగావని ఇవన్నీ చెప్పాను. నువ్వు ఈ మాటలు వెంకట్రావ్‌తో చెప్పవాకు. నాయునా! బాధపడతాడు''

ఎంతో ఆలోచించిన మీదట. భార్యని ఉద్యోగానికి పంపరాదని నిర్ణయించుకున్నాడు మాధవ్.

★★★

తెల్లవారింది.

''అన్నయ్యా ఫీజు'' గుర్తుచేశాడు రాఘవ.

''రేపు కట్టవచ్చులేరా'' అంటూ ఆఫీసుకి బయలుదేరాడు.

ఆఫీసులో, బయట తెలిసిన వాళ్ళందరిని ''అప్పు'' అడిగాడు. డబ్బులు ఎక్కడా దొరకలేదు.

''కాంతారావ్‌గారు మీరే నన్ను గట్టెక్కించాలి. రేపు మా వాడి ఫీజు కట్టాలి. ఓ అయిదువేలు అప్పిస్తారా?'' అంటూ వినయంగా అడిగాడు మాధవ్.

''అరె..నిన్ననే ఒకరికి అర్జంటుగా డబ్బులు కావాలంటే..పదివేలు ఇచ్చానోయ్..సారీ'' అన్నాడు కాంతారావ్ ఎక్కడాలేని బాధను మొహా

లోకి తెచ్చుకుంటూ.

నుదుటికి చేతులు ఆ చి విచారంగా కూర్చున్న మాధవ్ దగ్గరికి వ పు వెంకట్రావ్. అంత బాధలోను.. మాధవ్‌కి వెం ట్రావ్‌ని చూస్తే జాలనిపించింది.

''పాపం వెంకట్రావ్'' అనుకో ండా వుండలేక పోయాడు. ఆయనకేసి 'అదోలా చూశాడు.

''ఏంటి మాధవ్! డల్‌గా వున్నావీవేళ'' అంటూ ఆప్యాయంగా పలకరిం డు వెంకట్రావ్.

ఆయన మరీ..మరీ రెట్టి అడిగేసరికి. చెప్పక తప్పలేదు మాధవ్‌కి..జరిగి దంతా పూసగు చ్చినట్లు చెప్పాడు. అంతా శ్రద్ధ విని..చిన్నగా నవ్వుకుని చెప్పడం ప్రారంభించా వెంకట్రావ్.

''చూడు మాధవ! ఈ లోకం చాలా విచిత్రమై నది. అర్థం చేసుకోవడం చాలా ష్టం. అందుకు ఎంతో అనుభవం కావాలి. నీకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు నలుగురికీ నీ స మస్య చెప్పుకో. అందులో తప్పు ఏమీ లేదు. లుగురి నుండి సలహా స్వీకరించు. కాని చివరగా ర్ణయం నువ్వు తీసుకో. అంతేకాని బాధల్ని ండెల్లో దాచు కుని..నీలో నువ్వే బాధపడి ప్రయోజనం శూన్యం. భార్యలు ఉద్యోగాలు చే నంత మాత్రాన భర్తల్ని 'జీరో'లుగా భావిస్తారన్న మాట పూర్తిగా అవాస్తవం. నేనూ మా ఆవిడ ఇ రం ఉద్యోగాలు చేస్తున్నాం. పొద్దుటే తనని ఆఫీ దగ్గర 'డ్రాప్' చేసి వస్తాను. సాయంత్రం తను ల్లల్ని తీసుకుని ఇంటికి వెళుతుంది. నేను సరుకులు, కూరగా యలు కొనుక్కుని సాయంత్రం ఏడు తరువాత ఇంటికి వెళతాను. అప్పుడప్పుడు ఇంటి పనుల్లో, వంట నుల్లో తనకి సహాయం చేస్తుంటాను. తను వద్దంటు న్నా వినకుండా!

కాంతారావ్ మెంటాలిటీ నీకు తెలీదోయ్. ఎవ రైనా సంతోషంగా వుంటే చూసి ఓర్వలేడు. ప్రక్క వాడు ష్టాలు పడుతుంటే చూసి ఆనందిస్తాడు. అతడి గురించి, అతడి మనస్తత్వం గురించి తెలి యాలంటే నీకు కాస్త టైం పడుతుంది. ఇదిగో అయిదు వేలు..తమ్ముడిని బాగా చదివించు'' అంటూ డబ్బులు అందించాడు వెంకట్రావ్.

అంతావిని నిర్ఘాంతపోయాడు మాధవ్..

★ ★ ★

మధ్యాహ్నం మూడు గంటలకే పర్మిషన్ తీసు కుని ఇంటికి చేరుకున్నాడు మాధవ్.

ఇంట్లోంచి స్వాతి మాటలు వినిపి స్తుంటే..గుమ్మం దగ్గరే ఆగిపోయాడు. ఫోన్లో మాట్లాడుతున్నట్టుంది.

''నిన్న సాయంత్రం అనవసరంగా ఆయనతో గొడవ పడ్డానే సుధా. పెళ్ళయి ఇంతకాలమైనా ఏనాడూ ఆయనతో గొడవ పడలేదు. అలాంటిది నిన్న ఆయన్ని ఎదిరించినట్లుగా మాట్లాడాను. నేను ఉద్యోగం చేస్తానని..ఆయన వద్దని! ఒక్కరి పైన ఇంత మంది ఆధారపడితే ఆ జీతం ఏం సరిపో తుంది సుధా! ఈ సంవత్సరం మా ఆడబడుచుకి పెళ్ళి చేయాలనుకుంటున్నాం. కట్న కానుకలు ఎలా తెచ్చి ఇవ్వాలి? అందుకే నేనూ ఉద్యోగం చేసి..నాలుగు డబ్బులు సంపాదిస్తానంటే ఆయనే వద్దంటున్నారు. ఆయనకి ఎదురు చెప్పలేక, ఆయన కష్టాలు చూసి బాధపడలేక నాలో నేనే సర్ది చెప్పుకుని వుంటున్నాను'' అంటోంది స్వాతి.

మెల్లగా తలుపు తట్టాడు మాధవ్. తలుపు తెరి చిన స్వాతి ఎదురుగా నిల్చున్న భర్తను చూసి నివ్వెర పోయి సాదరంగా లోనికి ఆహ్వానించింది. వేడి వేడి కాఫీ తెచ్చి ఇచ్చి..ప్రక్కనే కూర్చుంటూ...

''సారీ అండీ! నిన్న మీతో కాస్త ఓవర్‌గా బిహేవ్ చేసాను. మీరు హ్యాపీగా వుండాలనే నేను కోరుకుం టున్నాను. రియల్లీ ఐయాం వెరీ సారీ మాధవ్'' అంది ప్రేమగా.

''సారీ చెప్పాల్సింది నువ్వు కాదు స్వాతి. నిజంగా సారీ చెప్పవలసింది నేను. నిన్ను సరిగ్గా అర్థం చేసుకోలేకపోయాను. అనవసరమైన ఆలోచ నలతో ఏదేదో అనుకుని..నిన్ను, నీ వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడాను. రేపే జాబ్‌లో చేరు. నీలాంటి ఉత్తమురాలు నాకు భార్యగా దొరకడం నా జన్మజన్మల అదృష్టం. ఐ లవ్ యూ స్వాతి'' అంటూ స్వాతిని మురిపెంగా దగ్గరికి తీసుకుని ప్రేమగా హృదయానికేసి హత్తుకున్నాడు మాధవ్.

-గొర్రెపాటి శ్రీను
(హైదరాబాద్)

# ఒక పగలు-ఒక రాత్రి

కనిపిస్తే కాల్చివేతకు ఆ రు జారీ చేసాడు సూ ుడు.

రోడ్డంతా కర్ఫ్యూ పె ్టి తనొక్కర్తే..ఏకచ్ఛత్రాధిపత్యంగా ఆక్రమించుకుంది ఎండ. గించి తలలెగరేసుకొం టూ తిరిగిన వాళ్ళని వడదెబ్బ కొట్టి ఇళ్ళల్లోనికి విసిరేసింది.

పిండేసిన తడిగుడ్డల్లా ఎం పోయిన దేహాలు. పెరటి ూవుల్ని సైతం ఊడ్చుకు తాగేసింది రాకాసి.

కుండమీద వాలిన బొండుక కి గులక రాళ్ళన్నేసినా దాహ ం తీరనే లేదు.

నీళ్ళివ్వలేక ఒట్టిపోయిన కుళ ుల ముందు లోటు పూ ్చలేని బడ్జెట్‌లా ఖాళీ కుండల క్యూ పెరిగిపోతో ి.

ఎండమంటను మించిపోయి కడుపుమంటని కాసిన్ని గంజినీళ్ళు జల్లి ఆర్పుకుందామని బతుకు తెరు ని భద్రంగా గంపనిండా పేర్చుకొని గంపెడా శతో

''కుండలమ్మా..కుండలు..''

అంటూ రోడ్డెక్కింది ఓ వా ్యం.

పెరిగి పోయిన పాదరసమట్టాన్నెక్కి ఉరుమురిమి చూస్తూ మీసం మెలే సింది ఉష్ణం.

అగ్నిగుండంలాంటి దేహం పాదరక్షలు లేని ఆమె అరికాళ్ళని దహి స్తోంది రోడ్డు. నడుస్తూ..నడుస్తూ..మొదలు నరికిన చెట్టులా నేలకూలింది ముసలితనం.

ముడుతలు పడ్డదేహం..మిడతలా మాడిపోయింది.

ఎండమండిన రోడ్డు మీద కుండపగిలిన చప్పుడు.

బొమ్మ చెముళ్ళు మొలిచిన సమాజం చెవులకు చేరని సవ్వడి.

''ఈ పాపం మాత్రం మనిషిదే.'' అంది. తల తెగ నరకబడ్డ మొండెం లోంచి మోడువారిన గొంతుతో మూగాగా ఒక చెట్టు.

★ ★ ★

ఎవరో...? ఏవరు గొంతునొక్కారు. కీచు మంటూ ఫ్యాను సీలింగుకి ఉరే సుకుంది. స్వేచ్ఛ లభించిన దోమలు దోపిడీ దొంగలయ్యాయి. తూట్లుపడు తోన్న ఒంటిమీద మోగేది ఒకటే తాళం.

అంతవరకూ వాతేసుకుని ఒంటిని కరుచుకున్న దుప్పటి గిరాటేయబడి విరహ గీతాన్నందుకుంది.

గాలిని వెదుక్కుంటూ కిటికీ రెక్కల్ని విప్పుకుంది.

హలో...అన్న నగరం నోటిలో కార్బన్ మోనాక్సైడ్ దుర్వాసన.

ఒళ్ళంతా పొగమారిన గాయాలతో నగరపు గాలెక్కడో దాక్కుంది. ఉక్క పోత విసిరికొడితే... పెరటి తలుపు తటాలున తెరుచుకుంది. మేడ నా కోసం మెట్లని పరిచి స్వాగత గీతం పాడింది.

చల్లని వెన్నెల కౌగిట్లో కరిగిపోదామనుకొంటే... రసాయనాల వాసన గుప్పు మంది.

నింగిలోంచి తొంగి చూస్తూ..చందమామ దొంగనవ్వు నవ్వింది.

కన్నుగీటుతూ..''పట్టణ జీవీ..నిదురపట్టని జీవీ...పద..కనీసం...వేసవి లోనైనా చల్లగా 'పల్లె'కు జారుకొందాం అన్నది.

-గరిమెళ్ళ నాగేశ్వరరావు (చోడవరం)